సాయి సూర్య TV

# సాయి సూర్య


తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229






ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 39 ఎడిటర్ : పొలగోని రాజేష్ శుక్రవారం 02 మే-2025 పేజీలు : 8 వెల : 4-00


## ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా భారత్

### -వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ

### -హాజరైన చిత్రరంగ ప్రముఖులు

ముంబయి,మే1(ఆర్ఎన్ఎ): భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.నాలుగు రోజులపాటు-ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ -వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీ-స్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. **మిగతాది 2లో...**

## కార్మికులను ఆదుకునే బాధ్యత మాదే

### -ఇసుక కొరత లేకుండా చేశాం -శ్రీసిటీ, కర్నూలుతో ఆస్పత్రుల నిర్మాణం

### -నెల్లూరు పర్యటనలో సిఎం చంద్రబాబు



నెల్లూరు,మే1 : కార్మికులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కార్మికులకు వైద్య సేవల కోసం గుంటూరు, శ్రీ సిటీ, కర్నూలులలో ఆసుపత్రులను నిర్మిస్తున్నామన్నారు? .మిగతాది 2లో...

## కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

### తెలంగాణలోనూ తూతూత మంత్రంగా సర్వే

### ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,మే1
బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో మిగతాది 4లో...

## సమ్మె ఆలోచన విరమించుకోండి

### ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది

### సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే

### గత అప్పులకు వడ్డీల కోసం అప్పులు చేస్తున్నాం

### మేడే ఉత్సవాల్లో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మే1
ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. **మిగతాది 4లో...**

## ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

### -వచ్చే మార్చినాటికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం

### -మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



మహబూబ్‌నగర్,మే1 ఎస్ఎల్బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరం అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బాధ్యతగా ఆ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం.. దొరకని ఆరు మృతదేహాలు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వపరంగా ఒక్కో కుటుంబానికి 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాం.. జియో లాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశాం.. ఆరు మృతదేహాల ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉంది,




## రాహుల్ గాంధీ ముందుచూపున్ననేత

### -కులగణన డిమాండ్‌తో రాహుల్ సత్తా తేలింది

### -మోడీకి ఈ ఐడియా ముందే ఎందుకు రాలే

### -కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి






# దేవరకొండ పల్లాపర్వత్ రెడ్డి భవన్‌లో ఘనంగా మేడే ఉత్సవాలు





దేవరకొండ, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 1
దేవరకొండ పల్లా పర్వత రెడ్డి భవన్ లో గురువారం ఘనంగా 139వ మేడే ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. మేడే సందర్భంగా పడమటి పల్లి, కొండ భీమనపల్లి, ఎల్లారెడ్డిభావి, ఇద్దంపల్లి, జిల్లపల్లి,పాత్లవత్ తండా,గొట్టిముక్కల,తెలుగుపల్లి,తూర్పుపల్లి,దేవరకొండ పట్టణంలోని ఆర్టీసి డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియన్, మార్కెట్ యార్డ్ సివిల్ సప్లై అమాలి సంఘం వద్ద,భవన నిర్మాణ, తాపీ మేస్త్రీల అడ్డా, వివిధ హమాలీ సంఘాల అడ్డాల వద్ద సిపిఐ, ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం పల్లా పర్వత్ రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ్మా,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ కార్యదర్శి జూలూరు వెంకట్రాములు,మండల కార్యవర్గ సభ్యులు కౌన్సిల్ సభ్యులు పార్టీ ప్రజాసంఘాల బాధ్యులు పల్లా రంగారెడ్డి, పందుల యాదయ్య,గంగిడి రాంరెడ్డి, ఎండి మైనుద్దీన్, జక్కా మాధవరెడ్డి, నీలా వెంకటయ్య,నాయకులు పగిళ్ల బుచ్చయ్య, తోటపల్లి నగేష్,అలామోని మల్లయ్య,గంగలి పుల్లయ్య, జూలూరి జ్యోతిబస్,కిన్నెర భారీములు,పల్లె మధు,గంగలి పార్వతాలు,ముదిగొండ శ్రీను, ఏషామోని మల్లేష్,పల్లె కృష్ణయ్య, పల్లె ప్రభాకర్,ఎండి జాకీర్, కందుకూరి శ్రీను డివి నారాయణ మన్సూర్ మహేష్ తదితరులు ఉన్నారు.



## జూనియర్ సివిల్ జడ్జిగా గౌరవ శ్రీ మధులిక తేజ (సోనీ) గారికి అభినందనలు.

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే1):
షాద్ నగర్ పట్టణానికి చెందిన కీ,శే, మాజీ కౌన్సిలర్ డాకన్నగారి సుధాకర్ తమ్ముడు..ప్రముఖ వ్యాపారవేత్త మాజీ షాద్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ డాకన్నగారి ప్రభాకర్ రెండవ కూతురు మధులిక తేజ (సోని) జూనియర్ సివిల్ జడ్జిగా మొదటిసారి పరీక్షలో ఉత్తీర్ణులై తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు, సమాజంలో గుర్తింపు, గౌరవం, తెచ్చిన మధులికతేజ (సోనీ )గారిని పెదనాన్న డాకన్నగారి ఉగ్రసేన, డాకన్నగారి పూర్ణచందర్, డాకన్నగారి శ్రీనివాస్ అన్న డాకన్నగారి మనీష్ ,అభిలాష్, అనుదీప్,తమ్ముడుఅనురాగ్, మరియు,స్నేహితులు ,కుటుబ,సభ్యులు,బంధువులు ,అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మోడీ ప్రభుత్వానికి ధన్యవాదాలు

## -బీసీ గణనకు మోదీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ - బీసీ సేన ఆనందం వ్యక్తం

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే1):
బీసీ సేన ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం బీసీల గణనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని హర్షిస్తూ బీసీ సేన నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఇది బీసీ జనాభాకు న్యాయం కలగజేసే దిశగా తీసుకున్న చారిత్రక నిర్ణయంగా వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ ..నేడు మనం ఇక్కడ ఒక చారిత్రక నిర్ణయాన్ని స్వాగతించేందుకు, ఆనందాన్ని పంచుకోవడానికి సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. బీసీ జనాభా గణనకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయం, నేడు దేశంలో సామాజిక న్యాయానికి దిక్సూచి అవుతుంది. ఇది కేవలం గణన కాదు ఇది బీసీల హక్కుల పునాదిగా నిలుస్తుంది అని తెలిపారు. దశాబ్దాలుగా బీసీలు వివిధ రంగాలలో వెనుకబడిన వర్గంగా ఉండిపోయారు. రాజకీయాల్లో, ప్రభుత్వంలో, ఉద్యోగాల్లో, విద్యలో అన్ని చోట్లా తగిన ప్రాతినిధ్యం లేకుండా బీసీ సామాజిక సమూహం నిలబడింది. కానీ మోదీ ప్రభుత్వం, ఈ న్యాయ పోరాటాన్ని గుర్తించి, దేశం మొత్తానికి ఒక మోడల్ గా బీసీ గణనకు ముందడుగు వేసింది.మేము బీసీ సేన తరఫున ఈ నిర్ణయాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాం. మోదీ నాయకత్వం లో దేశంలో ఎలాంటి వర్గం అన్యాయానికి గురికాకుండా, ప్రతి వర్గానికీ సమానా అవకాశాలు కల్పించబడతాయని మరోసారినిరూపితమైంది.ఇప్పుడు మన అందరి బాధ్యత పెరిగింది అని తెలిపారు.ఈ గణనపై పూర్తి అవగాహన కల్పించడం, గ్రామాలనుంచి పట్టణాల వరకూ బీసీ సమాజాన్ని చైతన్యవంతం చేయడం మన బాధ్యత. మన కులగణన ఫలితాలు ప్రభుత్వానికి తగిన విధంగా చేరేలా, మన గొంతు రాష్ట్రం నుంచే కాదు దేశం మొత్తం విన్నట్లుగా చేసేలా మనం పనిచేయాలి మన లక్ష్యానికి విజయం లభిస్తోంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో



సుధాకర్, శివ ముదిరాజ్, కత్తి శేఖరప్ప, భూషం నరేష్, చందు, సామాజిక ఉద్యమ కారులు అంజక్క, మేకల వెంకటేష్, జలజ, తంగడి పల్లి శంకర్, భాగ్యలక్ష్మి, జయమ్మ, కురుమయ్య, నర్సింహులు, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## దండే సురేష్ ఇక లేడు..

### సురేష్ పార్థీవ దేహానికి బీఆర్ఎస్ నాయకులు వై. రవీందర్ యాదవ్ ఘన నివాళులు



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే1): దండే సురేష్ లేడు అనే వార్త తెలవగానే ఎంతో బాధ కలిగిందని రవీందర్ యాదవ్ అన్నారు. కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త దండే సురేష్ బుధవారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు వై. రవీందర్ యాదవ్ వారి స్వగృహానికి వెళ్ళి, పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశి, వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సురేష్ మృతి పార్టీకి తీరనిలోటు అని విచారం వ్యక్తం చేశారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, నాయకులు జమాల్ ఖాన్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గణేష్ గౌడ్, సాజిద్, నరేష్, పర్వేజ్ తదితరులు ఉన్నారు.

# పాషా నరహరి స్మారాక కేంద్రంలో ఘనంగా మే డే ఉత్సవాలు

ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే1
కార్మిక హక్కులను కాలరాస్తున్నది మోడీ ప్రభుత్వమని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న అన్నారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో 139వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సాగర్ రహదారిపై ర్యాలీ చేసి పాషా, నరహరి స్మారక కేంద్రంలో సభ నిర్వహించారు. ఈ మే డే కు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. అమెరికాలోని చికాగో నగరంలో 1886 మే 1న జరిగిన సమ్మె ఆనాటి పాలకుల కుట్రలు, కుతంత్రాలతో హింసాత్మక ఘటనలో అనేక మంది కార్మికులు మరణించిన వారిని స్మరిస్తూ మే 1వ తేదీని అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. మేడే పోరాట స్ఫూర్తితో 8గంటల పని దినం చట్టం చేయబడిందన్నారు. 139 సంవత్సరాల క్రితం 10 నుంచి 16 గంటల పని దినం ఉంటే దాని తగ్గించేందుకు జరిగిన పోరాటంలో ప్రాణాలను సైతం త్యాగం చేశారు. బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత కార్మిక వర్గాన్ని అణచివేసి మేడే నాటి పూర్వపు దుర్మార్గపు రోజుల్లోకి తీసుకొనిపోయే ఆలోచన ఉందన్నారు. శతాబ్ద కాలంపాటు పోరాటాలు, త్యాగాలతో కార్మిక వర్గం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4లేబర్ కోడ్ లుగా రూపొందించారు. 4లేబర్ కోడ్ లను అమలులోకి తెచ్చి తమ శ్రేయోభిలాషులైన



బడా కార్పొరేట్, పెట్టుబడిదారులకు అపరిమితమైన లాభాలు కల్పించాలని సహతహలాడుతున్నారని అన్నారు. పెట్టుబడిదారుల దోపిడీకి ఎలాంటి ఆటంకం లేకుండా కార్మిక సంఘాలు లేని వ్యవస్థను వారి దోపిడిదారులకు బహుమతిగా ఇవ్వాలని ఉవ్విళ్లూరుతున్నారు. బిజెపి ప్రభుత్వం లౌకిక, ప్రజాతంత్ర మౌలిక విలువలనే మట్టుపెట్ట చూస్తుంది. మత విద్వేషాలను రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తుంది. మతోన్మాద, కార్పొరేట్ బిజెపి విధానాల వల్ల దేశంలో కుల, మత, ప్రాంతీయ వైషమ్యాలు, దురహంకార ధోరణులు పెరుగుతున్నాయన్నారు. దేశవ్యాప్తంగా అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజన, ఐకెపి, వివోఏ, గ్రామపంచాయతీ, మున్సిపల్, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం లేదన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, పెట్టుబడిదారీ, కార్పోరేట్



మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగానూ 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుపరం చేయరాదని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని రాజ్యాంగం ద్వారా పొందిన ప్రాథమిక హక్కులను నిలుపుకోవాలన్న లక్ష్యంతో మే డే స్ఫూర్తితో మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ కన్వీనర్ ఎల్లేశ, మండల కన్వీనర్ బుగ్గరాములు, సిపిఎం జిల్లా నాయకులు జగన్, వెంకటేష్, సిఐటియు నాయకులు నరసింహ్మా, వీరేష్, చెనమోని శంకర్, మల్లేష్, ఐలయ్య, సత్యందర్ కుమార్, రాజకుమార్, మనోజ్ కుమార్, విగ్నేష్, రాణమ్మ, లావణ్య, శిరీష, సుశీల, యాదగిరి, చరణ్, తరంగ్, యాదయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## రేపు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మే01
తేది: 02.05.2025 శుక్రవారంరోజున ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయం(ముదిగొండ రోడ్డు), దేవరకొండ యందు ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్ )నుండి మంజూరు అయిన చెక్కులను ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు.కావున కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు,కార్యకర్తలు అందరు లబ్ధిదారులకు ఈ సమాచారాన్ని తెలియజేయాల్సిందిగా మనవి.లబ్ధిదారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావాల్సిందిగా మనవిసమయం:ఉదయం 11.00 గంటలకు శుక్రవారం
ఊట్కూరి వేమన్ రెడ్డి కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



## కార్మికులను ఆదుకునే బాధ్యత మాదే

గతంలో ఇసుక దొరకకపోవడంతో కార్మికుల చాలా ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులను కల్పిస్తోందని సీఎం పేర్కొన్నారు. ఈరోజు నెల్లూరు జిల్లాలో పర్యటించిన సీఎం చంద్రబాబు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదికపై మాట్లాడారు. ఈ రోజు మే డే. ఈరోజున కార్మికులు, కష్టజీవులు గుర్తుకొస్తారు. కార్మికులను దోపిడీ చేనేకుండా అనునిత్యం వారి తరఫున పోరాడి వారికి న్యాయం చేయడానికి పునరంకితమవుతాం. మన రాష్ట్రంలో అసంఘటిత రంగంలో కార్మికులు ఎక్కువ ఉన్నారు. ఇందులో వ్యవసాయంపై ఆధారపడిన వారే అధికం. కేంద్ర ప్రభుత్వం కూడా జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులను కల్పిస్తోంది. భవన నిర్మాణరంగంలో మహిళా కార్మికులే అధికంగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ జెండాలో కార్మికుల కోసం చక్రాన్ని పెట్టారు. దానిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళుతున్నాం. కేంద్ర రాష్ట్రాలలోని ఎన్డీఏ ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తున్నాయి. గతంలో ఇసుక దొరకకపోవడంతో కార్మికుల చాలా ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నాం. దీని వల్ల సులభంగా ఇసుక దొరుకుతోంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. నిర్మాణ రంగాన్ని అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నాం. నాలా చట్టాన్ని కూడా రద్దు చేశా. భవనాల నిర్మాణ అనుమతులలో ఎన్నో మార్పులు తీసుకువచ్చాం. కార్మికులకు వైద్య సేవల కోసం గుంటూరు, శ్రీ సిటీ-, కర్నూలులలో ఆసుపత్రులను నిర్మిస్తున్నాం. ఎంఎస్ఎంఈ పార్కులలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. పరిశ్రమలకు అవసరమైన భూముల సమీకరణకు రైతులు సహకరిస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత తెలుగు జాతికి రాజధాని ఉండాలని అమరావతికి రూపకల్పన చేశాం. అమరావతిలో 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చారు. ప్రభుత్వ ఖర్చు లేకుండా రాజధానిని నిర్మిస్తున్నాం' అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.

## ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్

ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించగా, కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటు-లు అమితాబ్ బచ్చన్ , రణ్‌బీర్ కపూర్ , దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టు-కుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.

# మేడే అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు

**కార్మిక హక్కులను కాలరాస్తున్న మోదీ ప్రభుత్వం**

**20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి**

**ఫార్మాసిటీ రైతుల సమస్యలను పరిష్కరించాలి**

**సీపీఐ(ఎ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**

**పలు గ్రామాల్లో ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు**



యాచారం సూర్య న్యూస్ (, మే 01) : మేడే అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. 8గంటల పని విధానాన్ని కాపాడుకుందామని కోరారు. మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని యాచారం మండల పరిధిలోని మేడిపల్లి, కొత్తపల్లి, చౌదర్పల్లి, గుంగల్, చింతపట్ల, చింతుల్ల, నల్లవెల్లి, మాల్, తమ్ములోనిగూడ, నందివనపర్తి, మిషన్ భగీరథ కేంద్రం దగ్గర, క్రీడ వ్యవసాయ కేంద్రం దగ్గర, ఆటో ట్రాన్స్పోర్ట్ యూనియన్, గ్రామపంచాయతీ యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సీపీఎం పార్టీ మరియు సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ... అమెరికా దేశం చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1న పని గంటల కోసం కార్మికులు చేపట్టిన సమ్మె సందర్భంగా ఆనాటి పాలకుల ఆదేశాలతో చికాగో నగరంలోని హే మార్కెట్ లో కార్మికులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో నలుగురు కార్మికులు మరణించారని తెలిపారు. అనేకమంది కార్మికులు రక్తం చిందించారని దాని ఫలితంగా మరణించిన కార్మికులను స్మరిస్తూ 1989లో రెండవ ఇంటర్నేషనల్ సమావేశంలో అంతర్జాతీయంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి మెరుగైన పని పరిస్థితుల కొరకు పోరాడే దినంగా మేడేను జరపాలని పిలుపునిచ్చారూ. ఆనాటి నుండి మేడేను కార్మిక వర్గం దీక్షా దినంగా పాటిస్తూ ఉన్నారని తెలిపారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని, వీటి ఫలితంగా 8 గంటల పని దినాన్ని 12 గంటలకు మార్చారని కనీస వేతనాలు కూడా లేకుండా చేశారని తెలిపారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ మే 20న దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు అదేవిధంగా గ్రామంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ, కార్మిక శ్రేణులు పనిచేయాలని అన్నారిం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఫార్మాసిటీ రద్దు చేస్తామని చెప్పి నేడు ఫార్మాసిటీ పెడతామని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. నిషేధిత పెట్టిన భూములను వెంటనే ఆన్లైన్లో చేర్పించాలన్నారు. అదేవిధంగా ఫార్మాసిటీ బాధితులకు ప్లాట్ ఇస్తామని చెప్పి నేటి దాకా పొజిషన్ ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయమని ప్రభుత్వాన్ని విమర్శించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం ( బంటి అన్న) మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పెండల బ్రహ్మయ్య, మండల కన్వీనర్ ఎస్ చందునాయక్, సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య, మండల కమిటీ సభ్యులు పిరియాటి వెంకటయ్య, కే తావు నాయక్, డి పెద్దయ్య, ఏం లాజర్, కావాలి జగన్, విప్లవ కుమార్, మౌనిక, యూనియన్ నాయకులు బి కృష్ణ, అండాలు, పద్మ, యాదయ్య బుగ్గ రాములు, స్వరూప ,శోభారాణి మరియు సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిలు భూషణ్, యాదయ్య, శివ, జంగయ్య, శ్రీరాములు, బోడ సత్యనారి, బర్ల మల్లేష్ ,శ్రీశైలం , శేఖర్ తదితరులు పాల్గొన్నారు





## మార్కెట్ సీఈవో పల్ల తిరుపతిరెడ్డి గారి శుభకార్యంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

కొండమల్లేపల్లి సాయిసూర్య న్యూస్ మే 01

పట్టణానికి చెందిన పల్లా తిరుపతిరెడ్డి శ్రీలత దంపతుల పిల్లలు సహస్ర,లెనిన్ రెడ్డిల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమాన్ని కేఎంఆర్ గార్డెన్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ముఖ్యఅతిథిగా హాజరై తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. పలువురు ప్రముఖులు బంధుమిత్రులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ,నాయిని మాధవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, ముక్కామల వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరు వేమన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ ,కోట్ల జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## గడియ గౌరారం స్కూల్ టాపర్ తీగుళ్ల లక్ష్మి







చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 1

బుధవారం వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఘడియ గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెరిసిన నిరుపేద ఆణిముత్యం పదవ తరగతిలో 519 మార్కులు సాధించి గడియగౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ టాపర్ గా నిలిచింది. రెండవ ర్యాంకు షేక్ మహమూద్ 496 మార్కులతో చెట్టిమల్ల సాయి వర్ధన్ 495 మార్కులతో మూడో ర్యాంక్ సాధించారు. గతంలో ఈ విద్యార్థులు 8వ తరగతిలో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు అర్హత సాధించి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వం నుండి సంవత్సరం కు పదివేల ప్రోత్సాహ బహుమతిని పొందుటకు అర్హత సాధించారు. గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు ఇంకా పై చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి నీరుడు అంజయ్య మాట్లాడుతూ పాఠశాల నుండి 44 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరై 43 మంది విద్యార్థులు 97. 72శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయబృందం ఉత్తమ ఫలితాలతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# కార్మిక చట్టాలను కాల రాస్తున్న

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



**-నాట్కో కంపెనీ ముందు సిఐటియు ఆధ్వర్యంలో మే డే జెండా ఆవిష్కరణ**

**-ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడిన సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్ .రాజు.**

నందిగామ సూర్య న్యూస్ మే 1

చారిత్రాత్మక అంతర్జాతీయ కార్మిక పోరాట దినోత్సవం మేడేని నాట్కో ఫార్మా కెమికల్ డివిజన్ మేక గూడా లో జెండా ఆవిష్కరణ చేసి మేడేని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎన్ రాజు మాట్లాడుతూ హే మార్కెట్ అమరుల త్యాగాలతో మే దినోత్సవం%ొ%8 గంటల పని హక్కును సాధించుకోవటంతో పాటు, పెట్టుబడిదారీ దోపిడికి వ్యతిరేకంగా సాగే పోరాటంలో ప్రపంచ కార్మిక వర్గాన్ని ఏకతాటి పైకి తెచ్చిందన్నారు. 'ప్రపంచ కార్మికులారా ఏకం కండి' అనే సమర నినాదాన్ని ఆచరణలో నిజం చెయ్యటంలో మహత్తరమైన శక్తిని ప్రదర్శించిందని, అయినా హే మార్కెట్ ఘటనకు దారితీసిన సమస్యలు న్యాయబద్ధమైన సంపద పంపిణి, వాక్, సభా స్వాతంత్ర్యాలు, నిరుద్యోగం, మైనారిటీల హక్కులపై దాడులు, రాజకీయ అవినీతి, పోలీసు కిరాతకత్వం, ఆఖరికి కార్మికులకు సంఘం పెట్టుకోవటానికి కూడా స్వేచ్ఛ లేకపోవడం వంటి సమస్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ విధానాల వలన ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, అతి తక్కువ వేతనాలతో పని చెయ్యడం, పని భద్రత లేకపోవడం లాంటి అనేక సమస్యలతో కార్మిక వర్గం నేటికీ ఇబ్బందులు పడుతున్నది. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులకు రక్షణ లేకుండా చేసి దోపిడీని తీవ్రతరం చెయ్యటానికి%ొ%బ్రిటిష్ వారి కాలంలో పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లు తెస్తున్నది. బలమైన కార్మిక ప్రతిఘటన వలన ఐదు సంవత్సరాలుగా అమలు కాకుండా ఆపగలిగాం. కేంద్ర ఆర్థిక మంత్రి ఈ కోడ్లను ఈ సంవత్సరంలో ఎప్పుడైనా అమలు చేసేందుకు నోటిఫైడ్ చేస్తామని ప్రకటించారు. అందువలనే అన్ని కార్మిక సంఘాలు కలిసి మే 20 న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయాలని కార్మిక వర్గం నిర్ణయించింది. మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ పేరుతో కార్మిక చట్టాలకు పాతరేయాలని చూస్తోందని. లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే రాబోయే కాలంలో సంఘం పెట్టుకునే హక్కుతో సహ అనేక హక్కులు కోల్పోతాము. ఇప్పటికే బహుళజాతి సంస్థలు, స్పెషల్ ఎకనామిక్ జోన్‌లలో సంఘాలు పెట్టకుండా యజమానులు అనైతిక చర్యలకు పాల్పడుతున్నారు. సంఘాలు పెట్టినవారిని విధుల నుండి తొలగిస్తున్నారు. వారికి మద్దతు ఇచ్చిన వారిని యాజమాన్యం బెదిరిస్తున్నది. సమ్మెకు దిగితే ఫైన్లు, జైలు శిక్షలు పడే పద్ధతులను ఈ కోడ్లలో ఇమిడ్చారు. అయితే ఇటీవల తమిళనాడులో శ్యాంసంగ్ కార్మికులు యూనియన్ పెట్టుకోవడానికి చేసిన పోరాటం కార్మిక వర్గానికి స్ఫూర్తినిచ్చింది.

పెట్టుబడిదారీ విధానంలో అసమానతలు తీవ్రమై పేదరికం, నిరుద్యోగం, ఆకలి, పోషకాహార లోపాలు పెరుగుతున్నాయి. సంక్షోభం కారణంగా వివిధ దేశాలపై సైనిక తిరుగుబాట్లు పెరుగుతున్నాయి. అమెరికా, గ్రీస్, అర్జెంటీనా, బ్రెజిల్‌లో సామ్రాజ్యవాద చర్యలకు వ్యతిరేకంగా కార్మికులు తమ హక్కులను కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున సమ్మెలు, పోరాటాలు నిర్వహిస్తున్నారు. ఒకవైపు అంతర్జాతీయ కార్మిక సంస్థ రోజుకు 7 గంటల చొప్పున వారంలో 5 రోజులు (అంటే వారానికి 35 గంటలు) మాత్రమే పని చేయాలని తీర్మానించిందని. కానీ పెట్టుబడిదారులు లాభాపేక్షతో ఎక్కడా అమలు చేయడం లేదని. పెట్టుబడిదారులు తమ దోపిడిని మరింత తీవ్రతరం చేయాలనే దురాశతో వారానికి 90 గంటలు పని చెయ్యాలనడం చూశాం. ఈ లేబర్ కోడ్‌లలో జాతీయ కనీస వేతనం రోజుకు అతి తక్కువగా రూ.178 నిర్ణయించారు. 1957 ఐ.ఎల్.సి సిఫార్సుల ప్రకారం ప్రస్తుతం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి. అయితే ప్రస్తుతం తెచ్చిన కార్మిక కోడ్లలో యజమానులకి అనుకూలంగా మార్పు చేశారు. దీంతో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా యజమానులు వేతనాలు పెంచకుండా కార్మికులను దోపిడి చేస్తారు. పి.ఎఫ్‌లో యజమానుల వాటా శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టం వచ్చినట్లు తగ్గించేలా మార్పులు చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశంలోని శ్రామిక మహిళలను మరొకసారి మోసం చేసింది. స్కీం వర్కర్లకు, ఆహార భద్రతకు బడ్జెట్ కేటాయింపులు తగ్గించింది. 2025-26 సంబంధించి ఐ.సి.డి.ఎస్ కు కేవలం రూ.21,960 కోట్లు కేటాయించారు. రూ.150 కోట్లు పెరుగుదల ఉన్నట్లు కనబడినా ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే బడ్జెట్ కేటాయింపులో వాస్తవ తగ్గుదల ఉంది. కోటి మంది స్కీం వర్కర్లు కార్మికులే అని సుప్రీంకోర్టు స్పష్టంగా తీర్పు ఇచ్చినా వారికి నేటికీ ఇ.ఎస్.ఐ, పి.ఎఫ్ వంటి సామాజిక భద్రతా చట్టాలు వర్తించకుండా లేబర్ కోడ్ లలో పొందుపరిచారు. పైగా కార్పొరేట్లకి రాయితీలు ప్రకటిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన దేశంలో అసమానతలు విపరీతంగా పెరిగాయి. 5 శాతం ధనవంతుల వద్ద 70 శాతం సంపద పోగుపడింది. 50 శాతం ప్రజలు కేవలం 3 శాతం సంపదే కలిగి ఉన్నారు. దేశంలో గతంలో ఎన్నడూ లేని విధంగా నిరుద్యోగం పెరుగుతుంది. వేతనాలు తగ్గిపోతున్నాయి. వేతన సగటు 2020లో 18.7 శాతం ఉంటే 2023లో 15.9 శాతానికి తగ్గింది. అదే సమయంలో లాభాల వాటా 38.7 శాతం నుండి 51.9 శాతానికి పెరిగింది. గత 10 సంవత్సరాల కాలంలో పేదరికం 17 శాతం పెరిగింది.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి ఐదు సంవత్సరాలకు వేతన సవరణ జరగాలి. కానీ ప్రభుత్వాలు మారుతున్నా కార్మికులకు మాత్రం గత 20 సంవత్సరాల నుంచి వేతన సవరణ జరగలేదు. వీరికి కనీస వేతనం అమలు కావడం లేదు. పది మంది పైన పని చేసే పరిశ్రమల్లో పిఎఫ్, ఇఎస్ఐ, ప్రసూతి సెలవులు అమలు చేయాలి. 50 మందికి పైగా పని చేసే పరిశ్రమలో పిల్లలకు ప్రత్యేక సౌకర్యం, విశ్రాంతి గదులు, లంచ్ రూమ్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అలానే కార్మిక చట్టాల ప్రకారం వారానికి 48 గంటలు పని చేయాలి. కానీ ఏవీ అమలు కావవడంలేదు. తనిఖీలూ జరగడం లేదు.రాబోయే కాలంలో కార్మిక కోడ్‌లకు వ్యతిరేకంగాను, ఎనిమిది గంటల పని హక్కు కోసం%ొ%పెద్ద ఎత్తున కార్మిక వర్గ పోరాటాలకు సిద్ధం కావాలని , దోపిడీ రహిత సమాజం కోసం మేడే స్ఫూర్తితో కార్మిక లోకం పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ నాయక్ అధ్యక్షత వహించగా యుటిఎఫ్ నాయకులు నర్సింలు, శివారెడ్డి, సత్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్ మున్సిపల్ యూనియన్ నాయకుడు రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు రాములు హమాలిన సంఘం నాయకులు శ్రీను ,నాగేష్ సిఐటీయూ నాయకులు రాజు పద్మరెడ్డి స్రవంతి రవి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా 139వ మే డే ఉత్సవాలు

**పతాకావిష్కరణ చేసిన నాయకులు**









షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే1): షాద్ నగర్ నియోజకవర్గం లోని మండలాలలోఎర్ర జెండాలు ఎగురవేసి ఘనంగా 139 వ మేడే ఉత్సవాలను జరుపుకున్నారు. కొందుర్గు :- మండలంలో సిపిఐ మండల కార్యదర్శి భాగాళ నరసింహ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య మాట్లాడుతూ 1886లో అమెరికా దేశంల చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం కోసం జరిగిన పోరాటంలో అక్కడి ప్రభుత్వం కార్మికులపై కాల్పులు జరిపితే వేలాది మంది కార్మికులు చనిపోయారు ఆ కార్మికుల్లో ఒకరు రక్తంలో తడిచిన ఎర్ర చొక్కాని ఎర్రజెండాగా ఎగురవేసి నాటి స్ఫూర్తితో నేటి వరకు మేడే ఉత్సవాలను ప్రపంచ దేశాలతో పాటు భారతదేశంలో నలుమూలల కూడా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. ఉపాది హామి కూలీలకు కనీస సౌకర్యాలు లేవు ఎర్ర టెండలో పనులు చేస్తుంటే వారికి కనీస కూలి కూడా గిట్టుబాటు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు 200 రోజులు పనులు కల్పించి రోజు కూలి 700 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జిపి కార్మికులకు రెండు మూడు నెలల నుంచి వేతనాలు లేవని ఏం తిని పనిచేయాలో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. భవన నిర్మాణ కార్మికులకు 10 లక్షల ప్రమాద బీమా పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని అడిగారు ఆశ అంగన్వాడి విటమిన్స్ వర్కర్లకు ఏ ఒక్కరు కూడా కనీస వేతనం అమలు కావడం లేదని వెంటనే కనీస వేతనం అమలు చేసి పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. చౌదర్ గూడా:- మండల సిపిఐ కార్యదర్శి జి వెంకటేష్ బి కే ఎం యు చౌదరిగుడా మండల కార్యదర్శి ఎం కృష్ణ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే జంగయ్య కిష్టయ్య రైతు సంఘం నాయకులు యాదయ్య జిపి వర్కర్స్ యూనియన్ నాయకులు వీరేశం.సీ జంగయ్య నర్సింలు రఫీ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

కేశంపేట్:- మండలంలో
139 మే డే ఉత్సవాలు

కేశంపేట మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో మండల సిఐటియు కన్వీనర్ బేరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు పెద్ద ఎత్తున చేశారు.

ఈ కార్యక్రమంలో పిల్లి రామ స్వామి వెంకటాపురం బాలరాజ్ కొండారెడ్డిపల్లి యాదయ్య అన్నగారి రమేష్ రాజు నరసింహులు మధ్యాహ్నం భోజనం కార్మికులు అక్కమ్మ నీలమ్మ మరియు అంగన్వాడీ వర్కర్స్ ఆయాలు, కార్మికులు పాల్గొన్నారు.

**షాద్ నగర్:- పట్టణంలో ఘనంగా మేడే ఉత్సవాలు**

చారిత్రాత్మక అంతర్జాతీయ కార్మిక పోరాట దినోత్సవం మేడేని షాద్ నగర్ పట్టణం మరియు నాట్కో ఫార్మా కెమికల్ డివిజన్ మేక గూడా లో మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి మేడేని ఘనంగా రాజు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ నాయక్ యుటిఎఫ్ నాయకులు నర్సింలు, శివారెడ్డి, సత్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్ మున్సిపల్ యూనియన్ నాయకుడు రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు రాములు హమాలిన సంఘం నాయకులు శ్రీను ,నాగేష్ సిఐటీయూ నాయకులు రాజు పద్మరెడ్డి స్రవంతి రవి తదితరులు పాల్గొన్నారు.



## ఎలిమినేడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే1

బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం ఫలితాలను సాధించి మండలంలో అగ్రస్థానంలో ఉన్న ఎలిమినేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు మారోజు సుధాకర్, ఉపాధ్యాయులు బాలశౌరి లకు పాఠశాల స్థాయిలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులు గుంటి సుధీర్, కొత్త వంశి గౌడ్, ఎక్కే శ్రీనిధిలకు గురువారం పాఠశాలలో ఘనంగా సన్మానించడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులు100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ఎలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు దాతల సపోర్ట్ ఉండడంతో ఉత్తీర్ణులు కావడం హర్షించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా పాఠశాలలో చదువుతున్న 24 మందికి 24 మంది పాస్ కావడం అదేవిధంగా గ్రామానికి పాఠశాల ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావడం అభినందనీయం అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటి నుంచి తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మున్ముందు పాఠశాలలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు,పాఠశాల శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

## కార్మికులకు అండ ఏఐటీయుసి జెండా

**-తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు.**



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే1

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం చింతపల్లి మండలం పరిధిలోని గోడుకొండ్ల వీటి నగర్ లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చేల్లం పాండురంగారావు హాజరై కార్మిక పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు 24 గంటల పని విధానాన్ని తగ్గించాలని కార్మికులు నిర్వహించిన పోరాటంలో అమరుల రక్తతర్పణంతో ఎరిపెక్కిన అరుణ పతాకం కార్మిక జెండాగా కార్మికులకు అండగా నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్మికుల పొట్ట కొడుతూ బడా బాబులకు ఊడిగం చేస్తుందన్నారు. దేశ సంపదను సృష్టించేది కార్మికులేనన్న విషయాన్ని మరిచిపోయి కార్మిక చట్టాలు అమలు పరచడంలో పూర్తిగా విఫలమైందన్నారు హమాలీ గ్రామపంచాయితీ ఇతర రంగాల్లో పనిచేసే కార్మికులందరికీ భద్రత కల్పించి వారికి హెల్త్ కార్డులు కుటుంబాలకు భరోసగా ప్రభుత్వాలు భరోసా నివ్వాలన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కార్మికులు కనీస వేతనం లేక శ్రమకు తగిన ఫలితం రాక నానా అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. ఏళ్ళు గడుస్తున్నా కార్మికుల తలరాతలు మారడం లేదని కేంద్ర ప్రభుత్వం కొన్ని రాష్ట్రాలలో 12 గంటల పని విధానాన్ని అమలుపరచడానికి ప్రయత్నం చేస్తుందని అలాంటి ప్రయత్నాలు మానుకోకపోతే కార్మికులు తగిన గుణపాఠం చెప్తారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమ వైపు ఆలోచించి కార్మికులకు రావాల్సినటువంటి హక్కుల పైన ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు లేనిపక్షంలో కార్మికుల ఆగ్రహానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గురికావాల్సి వస్తుందని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఊరే లక్ష్మణ్, హమాలి గ్రామపంచాయతీ మార్బుల్ గ్రానైట్ కార్మిక నాయకులు పుల్లెంల నరసింహ్మా, పాలకూర భాస్కర్, అంజయ్య, యాదయ్య, వెంకటమ్మ,కానగోని గణేష్, ఆనంద్, నరసింహ్మా, శేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ రద్దు, 8 గంట పనిదినాల రక్షణకై కార్మికులు ఐక్యంగా మరో పోరాటానికి సిద్ధం కావాలి. -సిఐటీయు ...

మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 1

మే డే దినోత్సవం సందర్భంగా గురువారం మంచాల మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల జెండా సీఐటీయూ మండల కన్వీనర్ పొచమోని కృష్ణ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ పొచమోని కృష్ణ, గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు మాట్లాడుతూ 8 గంటల పని విధానం పోరాడి సాధించారని మళ్ళీ 12 గంటలు పని విధానం అమల్లోకి తెచ్చేందుకు పాలకులు చూస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే అనేక సంస్థల్లో 12 గంటల పనిని చేయిస్తున్నారన్నారు. దీనిని చట్టబద్ధత చేయాలని ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని అన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ

కార్మికోద్యము తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ కార్పొరేట్ యాజమాన్యాలకి అనుకూలంగా మోడీ ప్రభుత్వం తీసుకురావడం దుర్మార్గమని లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రపంచ కార్మిక చరిత్రలో 1886 చికాగోలోని కార్మిక తిరుగుబాటు ఉద్యమం కార్మిక ఉద్యమాన్ని మలుపుతిప్పిందని 12 గంటల పని విధానాన్ని కీ వ్యతిరేకంగా అమెరికా చికాగో నగరంలో పోరాడి 8 గంటల పని దినాలు సాధించుకున్న ఘన చరిత్ర ఉందన్నారు. మోడీ ప్రభుత్వం చరిత్ర తెలుసుకోకుండా కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సిఐటియు నిరంతరం కార్మికుల హక్కుల రక్షణ కోసం,సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. కార్మికుల పక్షాన నిలబడి అనేక విజయాలను సాధించిందని అన్నారు. ఇకముందు కూడా కార్మికులు ఐక్యంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమ బాట నడవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు రావుల జంగయ్య, అంగన్వాడి



యూనియన్ జిల్లా నాయకులు నర్సింగ్ పద్మ, మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా నాయకులు అలివేలు, గ్రామం పంచాయతీ ఉద్యోగ కార్మిక యూనియన్ నాయకులు జగన్,అర్జున్,కృష్ణ, శాలమ్మ,సురేష్, భవననిర్మాణ సంఘం నాయకులు శేఖర్,విజయ్,అంగన్వాడి టీచర్లు అనిత,జంగమ్మ,శంకరమ్మ, అయలు కవిత, పద్మ, శైలజ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు అండాలు, భ్రతమ్మ, పద్మమ్మ, గ్రామ పంచాయతీ కార్మికులు మహేష్, రెడీ,నర్సమ్మ, రాములమ్మ, హమాలీ కార్మికులు గుర్గయ్య,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె ఆలోచన విరమించుకోండి

రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన ముడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు- అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటు-ంబం మాత్రం కోట్లు- వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటు-న్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగ పడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు' అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే జనగణనలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.. ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు.. దేశంలో సానుకూలమైన మార్పుకు, కులగణన.. చరిత్రాత్మకమైన కులగణన, చరిత్ర పుటల్లో నిలిచిపోనుంది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాటకాలకు తెరలేపుతున్నారు.. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, కుట్రలు కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. అలాగే, ముస్లింలను తీసుకెళ్లి బీసీల్లో చేర్చడం దారుణం.. కాంగ్రెస్ అన్ని తప్పుడు నిర్ణయాలు చేసింది.. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్రపతుల అభ్యర్థిత్వాలను వ్యతిరేకించింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మోడీ సర్కార్ ఎన్నో ఏళ్ల పెండింగ్ అంశం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టుకు తమ వైఖరిని స్పష్టం చేశాక.. వర్గీకరణ అంశంపై కోర్టు కీలక తీర్పు ఇచ్చింది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మోడీనీ కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి బీసీల పట్ల మొసలి కన్నీరే కార్చింది.. 2018లో మోడీ ప్రధాని అయ్యాక బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధంగా చట్టం చేశారు.. అన్ని వర్గాలకు న్యాయం చేయ్యాలని.. ఆర్థికంగా వెనకబడిన వర్గాల కోసం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది మోడీ ప్రభుత్వం అని కిషన్ రెడ్డి అన్నారు. కాగా, మహిళల సాధికారిత కోసం 35 శాతం రిజర్వేషన్లు కల్పించామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసి.. వాళ్లకు న్యాయం చేసింది మోడీ సర్కార్.. 1981 నుంచి 1931 వరకు కులగణన జరిగింది.. ఆ తర్వాత కులగణ జరక్కుండా కాంగ్రెస్ వ్యవహరించింది.. కులగణనకు కాంగ్రెస్ వ్యతిరేకం అని మండిపడ్డారు. మండలి కమిషన్ నివేదికను రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు.. 2010లోనే సుష్మాస్వరాజ్ కులగణన అంశాన్ని లేవనెత్తారు.. సామాజికంగా అన్ని వర్గాలకు లబ్ధి జరగాలి అని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. దేశ హితం కోసమేనన్నారు. న్యాయ స్థానాలకు తీర్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది.. మేం చేసే కులగణనలో మతం ప్రాతిపదికన ఏ మతాలను బీసీల్లో చేర్చేది లేదు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు.

# మేడే స్ఫూర్తితో మే20న జరిగే దేశవ్యాప్త సమ్మె నువిజయవంతం చేయాలి

## -సిఐటియు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు అతిమేల మానిక్

(నారాయణ ఖేడ్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ ప్రజా వ్యతిరేకమైన విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలని, మేడే స్ఫూర్తితో హక్కుల సాధనకు కార్మికులు ఉద్యోగులు ఐక్యంగా పోరాడాలని సిఐటియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు..ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలో మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండా ను అతిమేల మానిక్ ఎగరవేశారు. ఆటో అడ్డాల వద్ద నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కార్మిక వర్గం సమరశీల పోరాటాలు చేసి త్యాగాలతో సాధించుకున్న హక్కులను చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం కాలరాస్తూ యాజమాన్యాలకు తొత్తుగా వ్యవహరిస్తుందని అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లుగా మార్చిందని అన్నారు.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు ఉద్యోగులు రైతులు అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా విధానాల అమలు చేస్తుందని అన్నారు ప్రజలపై భారాలు వేస్తూ కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం ఊడిగం




చేస్తుందని అన్నారు.. యూనియన్ పెట్టుకునే హక్కును, సమ్మె హక్కును, 8 గంటల పని దినం రద్దుచేసి 12 గంటలకు పని దినం అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు.. కార్మిక ఉద్యోగులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్లను రద్దు చేయాలని లేని పక్షంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.. కనీస వేతనాలు 26,000 పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పనిచేస్తున్న కార్మికులకు పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.. మేడేస్ పూర్తితో హక్కుల సాధనకు కార్మికులు ఉద్యోగులు పోరాడాలని పిలుపునిచ్చారు..సిఐటియు నారాయణఖే ఏరియా కార్యదర్శి ఎన్ రమేష్ మాట్లాడుతూ పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అందుకు మున్సిపల్ కార్మికులు, అంగన్వాడి టీచర్లు ఆయాలు ఆశ వర్కర్లు హాస్పిటల్ కార్మికులు, మిషన్ భగీరథ , మధ్యాహ్న భోజనం కార్మికులు ఆటో, హమాలి వంటి కార్మికులందరూ సంఘటితంగా పోరాడాలని అన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షురాలు శకుంతల సహాయ కార్యదర్శి సిద్ధమ్మ యూనియన్ నాయకులు రవి ఏసు నాగన్న గోపాల్ సాయిలు ఆటో యూనియన్ అధ్యక్షులు మాణిక్యం కార్యదర్శి శివ నాయకులు రాజు నర్సింలు శ్రీనివాస్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు చిరునామా పోతిరెడ్డిపల్లి గ్రామం

చేర్యాల,మే01(

సిద్దిపేట జిల్లా చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల విడుదలలో వంద శాతం పాసై విద్యార్థులు వారి ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా పోతిరెడ్డిపల్లి గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను పాఠశాలలో శాలువాలు కప్పి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామంలో ఉన్న విద్యార్థులకు చదువు, సంస్కారం నేర్పటంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకే సాధ్యమైందని,వారి ద్వారానే పోతిరెడ్డిపల్లి గ్రామం లోని విద్యార్థులు వంద శాతం ఘనవిజయాన్ని సాధించారని అన్నాడు.రాబోయే రోజుల్లో కూడా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తేనే వారికి మానసికంగా ఎటువంటి ఒత్తిడి ఉండకుండా వారిలో సృజనాత్మకత పెరిగేందుకు దోహదపడుతుందని,ప్రజలంతా గమనించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రజలకు తెలిపాడు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్తులు లింగంపల్లి బాబు,కొక్కొండ వినోద్,బందేల్లి రవి,దుబ్బాక నాగేష్,లీగల్ కిషన్,లింగంపల్లి సురేష్,కొక్కొండ ఎల్లయ్య,చింతల ఎల్లం,కొక్కొండ నరేష్,పెద్ద మాతరి రవి,తేలు రాజు,తేలు మల్లేశం,తేలు నరేష్,స్వామి లింగంపల్లి,విజయ్ కుమార్,చింతల నరేష్,లింగంపల్లి



సురేందర్,లింగంపల్లి సాగర్,కొక్కొండ మహేందర్,మల్లవరి నరసింహులు,కొక్కొండ తిరుపతి,కొక్కొండ పరమేష్,లింగంపల్లి నరసింహులు,తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సాయి చైతన్య స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**-500 కు పైనే మార్కులు 100శాతం ఉత్తీర్ణత.....**








పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేట్ కేంద్రంలోని శ్రీ సాయి చైతన్య స్కూల్లో పదవ తరగతి పరీక్షలలో వందకు 100% ఉత్తీర్ణత సాధించారు. శ్రీ సాయి చైతన్య స్కూల్ నుండి పదవ తరగతి పరీక్ష రాసిన ప్రతి విద్యార్థికి 500 కు పైనే మార్కులు సాధించారు.ఆర్.రక్షిత 553, డి .రామ్ చరణ్ 539 ఏ రతిక 530, ఆర్ఫా శ్యామ్ 527, బన్నీ 525, సాయి సుప్రీత్ 520, వరుణ్ సందేశ్ 503, మార్కులు సాధించారు శ్రీ చైతన్య స్కూల్ కరస్పాండెంట్ విగ్రం గంగాధర్ గౌడ్, విగ్ర%శీ% భువనేశ్వర్ గౌడ్ , ప్రిన్సిపాల్ శశికుమార్ , రసజ్ఞ, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందించారు. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన పిల్లలను తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు

# ఏడు మొబైల్స్ ను రికవరీ చేసి బాధితులకు అందజేత చేసిన పేట ఎస్సై శంకర్..

(మెదక్ జిల్లా పెద్ద శంకరం పేట పెన్ గన్ న్యూస్ మే 01)ఏడు మొబైల్స్ ను రికవరీ చేసి బాధితులకు అందజేత ధైర్యాన్ని కోల్పోకుండా సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలి అని ఎసై డి. శంకర్ అన్నారు. ,ఈ సందర్భంగా ఎసై మాట్లాడుతూ మొబైల్ పోయిన వెంటనే ధైర్యని కోల్పోకుండా సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలి అని అన్నారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, ఒక వేల పోగొట్టుకున్న వ్యక్తులకు కంప్యూటర్ పరిజ్ఞానం లేనియెడల ప్రతి పోలీస్ స్టేషన్ లో ఒక పోలీసు అధికారిని ఈ సీఈఐఆర్ పెట్రోల్ కి భాధ్యతాధికారి గా నియమించడం జరిగినది అని, అతనిని పోలీసు స్టేషన్ కు వెల్లి సంప్రదించిన అతను సి ఈ ఆర్ ఐ పెట్రోల్లో నిక్షిప్తం చేస్తాడు తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.




# మేడే సందర్భంగా జహీరాబాద్ లో భారీ బైక్ ర్యాలీ, జెండాల ఆవిష్కరణలు

(జహీరాబాద్ ¬

లత్యాగాల కొలిమిలో నుండి ఎర్రజెండా పుట్టిందని, పోరాటం ద్వారానే హక్కులు సాధించబడతాయని, మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దు కై ఉద్యమిద్దామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వీరం మల్లేష్ అన్నారు. మేడే సందర్భంగా మహీంద్రా పరిశ్రమ నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం శ్రామిక్ భవన్ వద్ద జెండా ఆవిష్కరించి ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఉద్యమిద్దామన్నారు. చికాగో నగరంలో 8గంటల పనిదినాల కోసం రక్తం చిందించి ప్రాణాలర్పించిన మహత్తర కార్మిక పోరాటం మేడేగా ప్రసిద్ధికెక్కిందన్నారు. అదే స్ఫూర్తితో కార్మిక వర్గం ఎన్నో హక్కులు సాధించుకుందన్నారు. మోడీ అధికారం చేపట్టిన నుండి చరిత్రలో ఎన్నడూ లేనంత దౌర్భాగ్యకరమైన పరస్థితులను సృష్టించారు. అత్యంత హేయమైన పద్ధతులకు పాల్పడుతూ కార్మికుల చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేస్తున్నారు అన్నారు. తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించి శతాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తున్నారు. అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెస్తుందని వీటితో పెద్ద ఎత్తున కార్మికులకు నష్టం కలిగించే అవకాశం ఉందని, మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దు కోసం ఉద్యమిద్దమని అన్నారు. అంతకు ముందు వివిధ పరిశ్రమలు, మున్సిపల్ తదితర స్థలాల్లో సీఐటీయూ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్, వివిధ పరిశ్రమలు, రంగాల సీఐటీయూ నాయకులూ కనకరెడ్డి, సందీప్ రెడ్డి, గణేష్, నరేష్, బక్కన్న, యశోదమ్మ, చంటి, సంజీవ్, తదితరులున్నారు.



# ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో పనులు ఆపేశామని అన్నారు. ఎస్-ఎల్బీసీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్ టెక్నికల్ ఎక్స్పర్ట్స్ కమిటీ వేశామన్నారు. 2026 మార్చి 31వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ హామీ ఇచ్చారు. అయితే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టి 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నాం.. పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. టీఆర్ఎస్ హయాంలో కృష్ణా నది జలాల కేటాయింపులో పాలమూరు, నల్లగొండకు తీరని అన్యాయం జరిగింది అన్నారు. 819 టీ-ఎంసీల కృష్ణ జలాలను ఆంధ్రకు కేటాయిస్తుంటే.. కేసీఆర్ సర్కార్ చోద్యం చూసిందన్నారు. 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు వాటా దక్కింది.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారు.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు మరో రెండు ఏళ్లలో పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# రాహుల్ గాంధీ ముందుచూపున్ననేత

హైదరాబాద్,మే1(ఆర్ఎన్ఎ): రాహుల్ గాంధీ జోడో యాత్రలో దేశ ప్రజల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రధాన అంశం కుల గణన.. కుల గణన చేయాలని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు.. ఇప్పుడున్న కేంద్రం కుల గణన చేస్తామని ప్రకటన చేయడం స్వాగతిస్తున్నాం.. రాహుల్ గాంధీ ముందు చూపుతో ఉన్నాడు అనడానికి కుల గణన ఒకటి.. దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో.. రాష్ట్రంలో కుల గణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో అని కొనియాడారు. ఇప్పుడు బీజేపీ వాళ్లు సంకలు గుద్దుకున్న లాభం లేదు.. రాహుల్ గాంధీకి ఎంత ముందు చూపు ఉందో అర్థం అవుతుంది.. మోడీ చేయకపోతే.. రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఆయనే చేసే వాడు అని జగ్గారెడ్డి తెలిపారు. అయితే, రాష్ట్రంలో కుల గణన లెక్కలోకి రాని వారు.. కేంద్ర కులగణనలో లెక్కకు వస్తారు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రెండేళ్ల క్రితమే మోడీ చెప్తే బాగుండేది అనుకుంటున్నారు.. రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని బీజేపీ నేతలకు మింగుడు పడటం లేదు.. రాహుల్ గాంధీ అనే వరకు మోడీ ఎందుకు ఎదురు చూశాడని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి వచ్చిన ఐడియా మోడీకి ఎందుకు రాలేదంటూ సెటైర్లు వేశాడు. బీజేపీ వాళ్ళ లెక్క పదవుల కోసం ఎదురు చూసే రకం కాదు రాహుల్ కుటుంబం.. వాళ్ళే ప్రధాన మంత్రులను చేస్తారు.. కొందరికి భయం ఉంటది.. రేవంత్ కుల గణన చేసి మార్కులు కొట్టి పడేశాడన్నారు. రేవంత్ కూడా అదృష్టవంతుడు.. రాహుల్ గాంధీ లైన్ లో వెళ్లి జాక్ పాట్ కొట్టేశాడు అని టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఇక, కిషన్ రెడ్డి ఇప్పుడు ఏం అన్నా లాభం లేదు అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. సుష్మ స్వరాజ్ 2010లో అంటే.. ఇప్పటి వరకు ఎందుకు చేయలేదు మీరు.. మీరేం చెప్పినా కుల గణన హీరో రాహుల్ గాంధీ.. కుల గణనలో ఇతర మతాల వారు ఉండరని కిషన్ రెడ్డి కాదు మోడీ చెప్పాలన్నారు. కిషన్ రెడ్డికి ఇష్టం లేదు కదా అని వదిలేస్తారా..?.. ప్రధాని ఏం చెప్తారో చూసి మాట్లాడదాం.. ముస్లింలు భారత దేశ పౌరులు కదా..? అని ప్రశ్నించారు. దేశంలో పుట్టిన హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు అంతా భారత దేశ బిడ్డలే కదా అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# చేర్యాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

చేర్యాల,మే02

సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని షాదిఖానాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ సీఎంఆర్ చెక్కులను గురువారం పంపిణీ చేశాడు.నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో 24 మంది సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా రూ.10 లక్షలు మంజూరవ్వగా చెక్కులను బాధిత కుటుంబాలకు కిరణ్ కుమార్ గౌడ్ అందజేశాడు.ఈ సందర్భంగా కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందన్నాడు.పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ దే అన్నాడు.అన్నివర్గాలకు ప్రభుత్వం అండగా ఉంటోందన్నాడు.నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మందికి సీఎం సహాయ నిధి నుంచి రూ.కోట్ల సాయం అందించినట్లు అన్నాడు.భవిష్యత్‌లో ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో సాయం అందజేస్తానని తెలిపాడు.అనారోగ్యంతో బాధపడుతున్న వారు స్థానికుల నాయకుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని సూచించాడు.సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులు సకాలంలో బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలన్నాడు.

# మే డే సందర్భంగా మనూర్, నాగల్ గిద్ద మండల కేంద్రంలో సిఐటియు జెండా ఆవిష్కరణ

, నాగలి గిద్ద)

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా మనూరు మరియు నాగల్ గిద్ద మండల కేంద్రలలో సిఐటియు జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ నాయకులు కొతారి నర్సింలు పెన్ గన్ న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని అన్నారు రైతాంగానికి కనీసం మద్దతు ధర చట్టం చేస్తామని పార్లమెంట్లో హామీ ఇచ్చి మాట తప్పిందని అన్నారు. విద్యుత్ సవరణ బిల్లు తీసుకువచ్చి కేంద్రం తన పెత్తనాన్ని కొనసాగిస్తుందని అన్నారు. వ్యవసాయ కార్మికులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులు తగ్గిస్తూ నిర్వీర్యానికి కుట్ర చేస్తుందని ఆరోపించారు గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ,కనీస వేతనం 18000 ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షించడం కోసం ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెవిపియస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ గణపతి నాయకులు దత్తు, విఠల్,రఫిక్, నర్సప్ప, అంజప్ప,తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు

## - జెండాలు ఆవిష్కరించిన ఏఐటీయూసీ నాయకులు

(నారాయణ ఖేడ్

నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా మే డే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి ఆనంద్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మేడే పండుగను నిర్వహిస్తారన్నారు కార్మికులు పోరాడి సాధించుకున్న రోజు మే డే అన్నారు హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు ఇప్పటికే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల ఉద్యోగుల సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేస్తున్నామన్నారు ఇప్పటికైనా పాలకవర్గాలు కార్మికులకు సంబంధించిన కనీస వేతనాలు జీవోలను అమలు చేయాలన్నారు కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాల్ని తీసుకురావడానికి తీవ్రంగా ఖండిస్తామన్నారు ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఆర్టీసీ డ్రైవర్ పర్మినెంట్ చేయాలని హమాలీ కార్మికుల కనీస వేతనాలు అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రభుత్వాలు స్పందించకుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కనీస వేతనాలకు పోరాటానికి సిద్ధమవుతామన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అశోక్ దత్తు రెడ్డి పుప్పాల అశోక్ లక్ష్మణ్ గణేష్ రవి కాశీనాథ్ నరసమ్మ ఆనంద్ రాజు నరసింహులు సురేఖ సాయమ్మ కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# త్యాగాల కొలిమిలో నుండి పుట్టిందే ఎర్రజెండా

**పోరాటం ద్వారానే హక్కులు సాదించబడతాయి - మేడే స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఉద్యమిద్దాం**

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

(సంగారెడ్డి
త్యాగాల కొలిమిలో నుండి ఎర్రజెండా పుట్టిందని, పోరాటం ద్వారానే హక్కులు సాధించబడతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ అన్నారు. మేడే సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహం నుండి కేవల్ కిషన్ భవన్ వరకు సిపిఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కేవల్ కిషన్ భవన్లో సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఉద్యమిద్దామన్నారు. చికాగో నగరంలో 8గంటల పనిదినాల కోసం రక్తం చిందించి ప్రాణాలర్పించిన మహత్తర కార్మిక పోరాటం మేడేగా ప్రసిద్ధికెక్కిందన్నారు. అదే స్ఫూర్తితో కార్మిక వర్గం ఎన్నో హక్కులు సాధించుకుందన్నారు. మోడీ అధికారం చేపట్టిన నుండి చరిత్రలో ఎన్నడూ లేనంత దౌర్భాగ్యకరమైన పరిస్థితులను సృష్టించారు. అత్యంత హేయమైన పద్దతులకు పాల్పడుతూ దేశాన్ని విచ్ఛినం చేస్తున్నారు. తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా




అర్పించి శతాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తున్నారు. శ్రామిక, కార్మిక, కర్షక, రైతాంగ, మహిళలు, గిరిజనులు, మైనార్టీల హక్కుల హననం యథేచ్ఛగా జరుగుతోందన్నారు. భారతదేశానికి ఉన్న వైవిద్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకుంటే ..దాన్నీ పనికిరాదంటూ హేళన చేస్తున్నారాన్నారు. బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. నాలుగు లేబర్ కోడ్స్ ద్వారా కార్మిక హక్కులపై తీవ్రదాడికి పాల్పడుతోందని, దీనివల్ల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తాయని



వీటిని తిప్పికొట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. భవిష్యత్ లో మేడే స్ఫూర్తితో బలమైన పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు రేవంత్ కుమార్, కృష్ణ, నాయకులు అశోక్, బాలరాజు, మహేందర్, సాయిలు, కుమార్, సంగన్న, పద్మమ్మ, దుర్గమ్మ, మమత, సుజాత, శమీమ్ తది తరులు పాల్గొన్నారు.

# మమ్మల్ని ఆదర్శంగా తీసుకోండి.. కేంద్రానికి రేవంత్ సూచన

హైదరాబాద్)
దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేస్తామంటూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కేంద్ర నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జనగణనతో పాటు కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కులగణన నిర్ణయం విషయంలో రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని.. రాహుల్ పాదయాత్రలో కుల గణనపై చర్చ చేశారన్నారు. కుల గణన చేయాల్సిందేనని రాహుల్ తేల్చి చెప్పారని తెలిపారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు.కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. తూతూ మంత్రంగా కుల గణన చేస్తే దానితో ఎలాంటి ఉపయోగం ఉండదని చెప్పుకొచ్చారు. కుల గణన దేశాన్ని జిరాక్స్ తీసినట్టు అవుతుందన్నారు. జిరాక్స్ తీస్తే రోగం ఏంటి? ఏ మందు వేయాలి అని తెలుస్తుందని తెలిపారు.
తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు. కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని.. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు చెప్పారు. మంత్రుల కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని.. కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకాశం ఇచ్చామన్నారు. మూడు నెలల్లోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని తెలిపారు. కుల గణన విషయంలో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో కేంద్రానికి వచ్చే సందేహాలకు సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 1931 తర్వాత కుల గణన చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. తెలంగాణ మోడల్ దేశానికి రోల్




మోడల్ అని అన్నారు. కుల గణన ఎప్పుడూ మొదలు పెడతారో మోదీ చెప్పాలన్నారు. ఎప్పటి లోగా కుల గణన చేస్తారని ప్రశ్నించారు. కుల గణన సీక్రెట్ డాక్యుమెంట్ కాదని.. కుల గణన విధివిధానాలు బయట పెట్టాలన్నారు. 50 శాతం పరిధి పెంచి రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు పెట్టి ఆమోదించామన్నారు. తెలంగాణ బలహీన వర్గాల తరఫున రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. రాహుల్ సూచనల మేరకు కుల గణన నిర్వహించామని.. కుల గణన క్రెడిట్ రాహుల్ గాంధీదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు..

# రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించాలి.

**పది ఫలితాల్లో సంగారెడ్డి జిల్లా అగ్రగామి. - పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయిలో జిల్లాకు 2 వ స్థానం.**

**జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో 99.09 శాతం తో ఉత్తీర్ణత. -రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు , వారి తల్లిదండ్రులకు సన్మానం సత్ఫలితాలు నిచ్చిన ప్రత్యేక తరగతుల విద్యా బోధన.**

**విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ క్రాంతి వల్లూరు**




(సంగారెడ్డి
బుధవారం మధ్యాహ్నం పదో తరగతి పరీక్షా ఫలితాలలో సంగారెడ్డి జిల్లా రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించింది . ఈ సంవత్సరం 99.09 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రం లో 2 వ స్థానంలో నిలవడం ఉత్తమ ఫలితాల దిశగా సరికొత్త వరవడి సృష్టించిందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు ఈ సందర్భముగా కలెక్టర్ తన ఛాంబర్ లో , రాష్ట్రస్థాయిలో పదో తరగతి ఫలితాల్లో సంగారెడ్డి జిల్లా ద్వితీయ స్థానం సాధించినందుకు ప్రభుత్వ పాఠశాలలో చదివిన మొదటి నాలుగు స్థానాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ క్రాంతి వల్లూరు,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, విద్యార్థులను , వారి తల్లిదండ్రులను, ప్రధానోపాధ్యాయులను సన్మానించారు, విద్యార్థుల కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ పదో తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థుల భవిషత్తు ముడిపడిఉంటుందని అన్నారు . విద్యతోపాటు జిల్లా ను అన్ని రంగాలలోముందంజలో ఉంచాలని అన్నారు . జిల్లా లో విద్యకు సంబంధిచి జిల్లా కల్లెక్టర్ గా తనవంతు పూర్తి సహకారాలు అందిస్తానాని తెలిపారు . విద్యార్థులు ఐ ఐ టి లలో ,ఉన్నత విద్య లో జిల్లా కు మంచి పేరు తేవాలనీ,మంచి ర్యాంక్ తెచ్చుకోవాలి, జీవితం లో ఉన్నతం గా ఎదగాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో జిల్లా మొదటి స్థానం లో రావాలన్నారు. జీవితం లో 10వ తరగతి చాలా ముఖ్యమైనదని అందుకే విద్యార్థులు విద్యాసంవత్సరం మ్నొదటి నుంచే సన్నద్ధం అవుతారని అటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ విద్యార్థులకి మంచి విద్యను అందించే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సంగారెడ్డి జిల్లా విద్యాశాఖకు గర్వకారణం అని నవంబర్ నుండి ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ నాణ్యమైన గుణాత్మక విద్య బోధించి రోజులో ఒక పూట ప్రత్యేక తరగతుల ద్వారా విద్యాబోధన చేపట్టినట్లు వివరించారు. పదవ తరగతి సిలబస్ డిసెంబర్లో పూర్తి చేసుకోవడం జరిగిందని. జనవరి ఒకటో తేదీ నుండి రెండు పూటలా ప్రత్యేక తరగతులు నిర్వహించడం, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాలు, సలహాలు సూచనలు పదవ తరగతి ఫలితాలు మెరుగుకు ఎంతగానో ఉపయోగపడ్డాయని అన్నారు.. సబ్జెక్టులలో వెనుకబడిన పిల్లలను గుర్తించి ప్రత్యేక తరగతుల ద్వారా ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులు బోధించడం జరిగిందని తెలిపారు. పదో తరగతి పాసైన విద్యార్థులను ఇంటర్లో జాయిన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శంకర్ ,డి సి బి సెక్రటరీ లింబాజి ,ఏసీజీ పండరి నాయక్ సీ ఎం ఓ వెంకటేశం , ఏ ఎం ఓ బాలయ్య ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ వెంకటస్వామి డి ఎస్ ఓ పి. సిద్దారెడ్డి సిబ్బంది శివ , వెంకట్ , ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమం

నారాయణఖేడ్)
ఖేడ్ మండలంలోని మాద్వార్ తండా లో జి ఎం ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ సూచన మేనకు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్



ప్రతినిధులు పరశురాం రెడ్డి, శ్రీనివాస్, బి. తుకారాం,తాండ పెద్దలు దేవసూత్ వాళ్లే నాయక్, దేవసోత్ బిలియా నాయక్, సుభాష్, చందర్, హరిజ నాయక్, రాజు తదితరులు ఉన్నారు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

(సిద్దిపేట
షీ టీమ్ ఆధ్వర్యంలో ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని వంటిమామిడి గ్రామంలోలి ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ




హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు,సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన ములుగు ఏఎస్ఐ నాగేశ్వరరావు, గజ్వేల్ షీటీమ్ బృందం ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ లావణ్య కానిస్టేబుళ్లు శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మేడే సందర్భంగా కార్మికులను ఘనంగా సన్మానించిన డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ



(సంగారెడ్డి
వివిధ రంగాలలో శ్రామిక శక్తిని కనబరుస్తున్న కార్మికులకు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ మే డే శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ జాతీయ అంతర్జాతీయ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు ఉన్నత ప్రమాణాలు పాటించాలి అని సంఘటిత అసంఘటిత కార్మికులను దృష్టిలో ఉంచుకొని వారికి విద్య వైద్యం ఉచితంగా అందిస్తూ ఆర్థికంగా సామాజిక భద్రత కల్పించే విధంగా బహుళ జాతి కంపెనీలు వారికి తోడ్పాటు అందించాలని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కంపెనీల యజమానిలకు స్వలాభం కొరకు కాకుండా కార్మికుల యొక్క శ్రేయస్సు కొరకు కఠినమైన చట్టాలను తీసుకొచ్చి కార్మికులకు తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు, వివిధ రంగాల నుంచి వచ్చిన కార్మికులకు శాలువా లతోటి మరియు బహుమతుల తోటి వారిని సన్మానించినారు. ఈ కార్యక్రమంలో సతీష్ ధర్మరాజు కిట్టు హైమత్ తదితరులు పాల్గొన్నారు

# పహల్గాం ఉగ్రవాద దాడి మృతులకు ఘన నివాళులు అర్పించిన ఎన్ హెచ్ ఆర్ సి. జగిత్యాల జిల్లా కమిటీ




కొండగట్టు (జగిత్యాల జిల్లా
జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లాలోని కొండగట్టు ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మృతి చెందిన మృతులకు కొవ్వొత్తుల నివాళులు అర్పించి శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రదాడిని ఖండించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్, జిల్లా అధికార ప్రతినిధి కోలా రాజేశం గౌడ్,జిల్లా ప్రచార కారదర్శి సామల లక్ష్మి నారాయణ, జగిత్యాల రూరల్ ప్రధాన కార్యదర్శి మ్యాన్ మధు, జగిత్యాల పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి టి. అరవింద్, జగిత్యాల రూరల్ అధ్యక్షులు పి.రంజిత్,మల్యాల మండల ఆడెపు భరత్, కొడిమ్యాల మండల అధ్యక్షులు చేన్న దేవేందర్, ఉపాధ్యక్షులు కట్టేకోల రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఉప్పు ఐలయ్య, సంయుక్త కార్యదర్శి వి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు